**DECEMBER MONTH NSS ACTIVITIES 2023-24**

S.No: 1 01.12.23

Name of the Programme: Dr. P. Vijay Mahesh Kumar

Date: 01.12.2023

Activity conducted: AIDS Day

No. of Volunteers Participated: 40

Photographs










SKR GOVERNMENT DEGREE COLLEGE
Red Ribbon Club


Red Ribbon Club


Day
DECEMBER 1ST 2023




NATIONAL SERVICE SCHEME
"NOT ME BUT YOU"
S.K.R GOVT.DEGREE COLLEGE, GUDUR


NATIONAL SERVICE SCHEME
"NOT ME BUT YOU"
S.K.R GOVT.DEGREE COLLEGE, GUDUR
R R C


S.K.R.GOVT.DEGREE COLLEGE
Re-Accredited by NAAC-B Grade
సన్నపురెడ్డి క్రిష్ణారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల - గూడూరు.
R R C
Red Ribbon Club
S.K.R. Govt. Degree College
Gudur
NATIONAL SERVICE SCHEME
"NOT ME BUT YOU"
S.K.R GOVT.DEGREE COLLEGE, GUDUR




# ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి



**గూడూరు,నవంబరు1(ఆంధ్రపత్రిక):** గూడూరుపట్టణంలోని ఎస్.కె. ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సంధర్భంగా కళాశాల ఎన్.ఎస్.ఎస్,రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఆరోగ్య సూత్రాలు పాటించి మంచి సమాజాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేసినటువంటి విద్యార్థులకు సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి. విజయ మహేష్ రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ పీర కుమార్, అధ్యాపకులు, అధ్యపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలి




**ప్రజాశక్తి - గూడూరు టౌన్ :** ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆరోగ్య సూత్రాలు పాటించి ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని ఎస్‌కెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ఎస్‌కెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ఎన్ఎస్ఎస్, రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై శుక్రవారం అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి విజయ మహేష్ , రెడ్ రిబ్బన్ క్లబ్ కో ఆర్డినేటర్ డాక్టర్ పీరకుమార్, అధ్యా పకులు, అధ్యపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**దొరవారిసత్రం:** ఎయిడ్స్ నియంత్రణకు అవగాహన ఎంతో అవసరమని దొరవారి సత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వి చైతన్య సూచించారు. ఎయిడ్స్ నివారణ దినోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం ఆరోగ్య సిబ్బం ది మండల కేంద్రంలో ఎయిడ్స్ డే ర్యాలీ నిర్వ హించా రు. ఎయిడ్స్‌పై అవగాహన కల్పిద్దాం.. వ్యాధిని తరిమి కొడదాం, భద్రతే నీ జీవితానికి నేస్తం.. అది లేకపోతే నీ జీవితం అస్త వ్యస్తం, ఎయిడ్స్ అంటుకునే వ్యాధి కాదు.. అంటిం చుకునే వ్యాధి అనే నినాదాలతో ర్యాలీ నిర్వ హించా రు. ఈ సందర్భంగా వైద్యాధికారి చంద్రకళ మాట్లాడుతూ ఎయిడ్స్ నివారణకు ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. అనంతరం దొరవారిసత్రం గ్రామంలో వీధిలో ర్యాలీ నిర్వహించి నినాదాలు ఇస్తూ ప్రజలకు




అవగాహన కలిగించారు ఈ కార్యక్రమంలో సూపరువైజర్ స్టాఫ్ సిహెచ్ఓ సంపూర్ణమ్మ, పిహెచ్ఎన్ పద్మావతి, హెచ్‌వి మైథిలి, హెల్త్ సూపరువైజర్ గోపి కిరణ్, ఎంఎల్ హెచ్‌పి గాయత్రి, మౌనిక ఆప్తమాలజిస్ట్ లలిత్ కుమార్, ఫార్మసిస్ట్ మమత, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, విజయ్ కుమార్, రత్నయ్య, వెంకటయ్య, ల్యాబ్‌టెక్నీషియన్ మురళి, ఏఎన్ఎమ్ లు డోరతి, శ్రావణి, వజ్రమ్మ, ఆశా కార్యకర్తలు మంజుల, అన్నపూర్ణ, వీరమ్మ పాల్గొన్నారు.

# ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి




**గూడూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలోని ఎస్‌కెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్, రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఆరోగ్య సూత్రాలు పాటించి మంచి సమాజాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేసినటువంటి విద్యార్థులకు సర్టిఫికేట్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి. విజయ మహేష్, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ పీర కుమార్, అధ్యాపకులు, అధ్యపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ




**గూడూరులో ర్యాలీ చేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, అధ్యాపకులు**



**రాపూరులో ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది**

**గూడూరు రూరల్ :** ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్.కె.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తెలిపారు. కళాశాల ఎన్ఎస్ఎస్, రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ర్యాలీ చేపట్టారు. కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి పి.విజయ మహేష్, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ పీర కుమార్ తదతరులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించారు. డాక్టర్ చంద్రహాస్, న్యాయవాది మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు. చెన్నూరు పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

**రాపూరు:** ఎయిడ్స్‌కు మందు లేదని, నివారణ ఒకటే మార్గమని వేపినాపి పీహెచ్‌సీ వైద్యులు సుదర్శనమ్మ తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ, మానవ హారం ఏర్పాటుచేశారు. సూపర్‌వైజర్ లింగమూర్తి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. అలాగే వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఇందిర విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. చిత్ర లేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. సిబ్బంది విశాలి, చంద్రశేఖర్, శివ పాల్గొన్నారు.

**దొరవారిసత్రం :** స్థానిక పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు శుక్రవారం ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యాధికారి చైతన్య మాట్లాడుతూ ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో సంపూర్ణమ్మ, సీహెచ్ఎన్ పద్మావతి, హెల్త్ విజిటర్ మైథిలీ, సూపర్‌వైజర్స్ గోపి, కిరణ్ పాల్గొన్నారు.

**కలువాయిలో..**

**కలువాయి:** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం శివసాయి డిగ్రీ కళాశాల, పీహెచ్‌సీ వైద్య సిబ్బంది సంయుక్తంగా ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో మానవ హారం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.నరేంద్ర కుమార్, పి.శ్రీనివాసులు, వైద్యాధికారి డాక్టర్ రామకుమారి, ఆరోగ్యకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

**కోటలో...**

**కోట:** ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా విద్యానగర్ ఎన్‌బీకేఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ రామక్రిష్ణారెడ్డి, గాది శ్రీనివాస్, కోఆర్డినేటర్ రాజేష్, డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, మాధవయ్య, మల్లికార్జున్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలి

---- ఎస్కేఆర్ కళాశాల ప్రిన్సిపల్ ----




విశాలాంధ్ర – గూడూరు : ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలని ఎస్కేఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. గూడూరు పట్టణంలోని ఎస్కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్,రెడ్ రిబ్బన్ క్లబ్ ల ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన సదస్సు మ, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరు అవగా హన కలిగి ఉండాలన్నారు. ఆరోగ్య సూత్రాలు పాటించి మంచి సమాజాన్ని నిర్మిం చుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాల న్నారు. అనంతరం రక్తదానం చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి. విజయ మహేష్ , రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ పీర కుమార్ , అధ్యాపకులు, అధ్యపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే ఆరోగ్యవంతమైన సమాజం

సూళ్లూరుపేట, డిసెంబరు 1: అవగాహనతోనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని సూళ్లూరుపేటలోని వీఎస్ఎస్సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ఎల్బి శంకర్ శర్మ అన్నారు. శుక్రవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ, రెడ్ రిబ్బన్క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆరోగ్య వంతమైన సమాజం కోసం హెచ్ఐవీని పూర్తిగా నిర్మూలించాలని అన్నారు. అంతకుముందు పట్టణ పురవీధుల్లో అవగా హన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్సీసీ మేనేజర్ సుబ్ర హ్మణ్యం, రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ అమ్మాజీ, ఎన్ఎస్ఎస్ నిర్వహణ అధి కారి ఏడుకొండలు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**గూడూరు:** ప్రతిఒక్కరూ హెచ్ఐవీపై అవగాహన కలిగివుండాలని ఎస్కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎస్కేఆర్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్, రెడ్ రిబ్బన్క్లబ్ ఆధ్వర్యంలో హెచ్ఐవీపై అవ గాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో విజయమహేష్, విద్యా ర్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

**కోట:** మండల పరిధిలోని విద్యానగర్ ఎన్బీకేఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాలలో హెచ్ఐవీపై అవగాహన ర్యాలీలు జరిగాయి. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ విజయకుమార్రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఎన్సీసీ కోఆర్డినేటర్ రాజేష్ శ్రీనివా




సూళ్లూరుపేటలో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

సులు, డాక్టర్ గాదె శ్రీనివాస్, హరికృష్ణ, ప్రకాష్, చంద్ర, డాక్టర్ రవీంద్రా రెడ్డి, మల్లికార్జున్రెడ్డి, శోభారాణి, ఉదయకుమార్ పాల్గొన్నారు.

**నాయుడుపేట:** హెచ్ఐవీ నివారణ కోసం రెడ్ రిబ్బన్ క్లబ్ కృషి అభినందనీయమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మధుసూ దన్శర్మ అన్నారు. నాయుడుపేటలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగా హన కల్పించారు. కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ కోఆర్డినేటర్ డాక్టర్ మహ్మ ద్మసూద్, వైస్ ప్రిన్సిపాల్ వెంకటరమణారెడ్డి, మైక్రోబయాలజీ ఇన్చా ర్జి డాక్టర్ ప్రవీణాకుమారి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

S.No: 2 15.12.23
Name of the Programme: Dr. P. Vijay Mahesh Kumar
Date: 01.12.2023
Activity conducted: Sardar Vallabhai Patel Punya Tidhi
No. of Volunteers Participated: 40
Photographs







SARDAR
VALLABHAI
PATEL
DEATH ANNIVERSARY




SARDAR
VALLABHAI
PATEL
DEATH ANNIVERSARY


SARDAR
VALLABHAI
PATEL
DEATH ANNIVERSARY


SARDAR
VALLABHAI
PATEL
DEATH ANNIVERSARY

**JANUARY MONTH NSS ACTIVITIES 2024**

**23.1.24**

Name of the Programme: Dr. P. Vijay Mahesh Kumar
Date: 23.1.24
Activity conducted: Souraya divas
No. of Volunteers Participated: 40
Photographs









**JANUARY MONTH NSS ACTIVITIES 2024**

**25.1.24**

Name of the Programme: Dr. P. Vijay Mahesh Kumar
Date: 23.1.24
Activity conducted: National Voters Day
No. of Volunteers Participated: 40
Photographs








S.K.R GOVERNMENT DE
National Vot
25th,Janu
Organised by
Department Of Political sciences
&
NSS Unit
2024





# ECOCUTION ON NATIONAL VOTERS DAY






**ESSAY WRITING ON NATIONAL VOTERS DAY**







**RALLY ON NATIONAL VOTERS DAY**










Name of the Programme: Dr. P. Vijay Mahesh Kumar
Date: 26.1.24
Activity conducted: Republic Day (Distribution of Prizes for winners for event National Voters Day
No. of Volunteers Participated: 40
Photographs







